APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 53 గుంటూరు, సోమవారం 03- 11 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



# బాహుబలి రాకెట్ ప్రయోగం

## ఇస్రో శాస్త్రవేత్తలకి సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, నవంబర్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** శ్రీహరికోట, నవంబరు2 ఇస్రో శాస్త్రవేత్తలు నింగిలోకి ప్రవేశపెట్టిన బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఇవాళ(ఆదివారం) నింగిలోకి రాకెట్ దూసుకెళ్లింది. సీఎంఎస్–03 ఉపగ్రహాన్ని నింగిలోకి రాకెట్ మోసుకెళ్లింది. సీఎంఎస్–03 ఉపగ్రహం బరువు 4,410 కిలోలు ఉంది. ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో సీఎంఎస్–03 అతిపెద్దది. భారత్‌కు సమాచార సేవలు అందించనుంది సీఎంఎస్–03 ఉపగ్రహం. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ ఉపగ్రహం తయారైంది. పదేళ్లపాటు ఇంటర్నెట్ సేవలని ఈ ఉపగ్రహం అందించనుంది. ఈ నేపథ్యంలో సీఎంఎస్–03 ప్రయోగం విజయవంతంపై ఇస్రో శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి అచ్చెన్నాయుడులు అభినందనలు తెలిపారు.

**బాహుబలి రాకెట్ ప్రావీణ్యం చాటింది: సీఎం చంద్రబాబు**

బాహుబలి రాకెట్ ప్రావీణ్యం చాటిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం, మన దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ఇప్పటి వరకు ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టిన అన్ని ప్రయోగాలు విజయవంతమయ్యాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ పెట్టారు.

**మన దేశానికి, ఇస్రోకి గర్వకారణం: సీఎం చంద్రబాబు**

'భారతదేశపు అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్–03ను దాని ఉద్దేశించిన కక్ష్యలోకి ఖచ్చితత్వంతో మోసుకెళ్లిన 'బాహుబలి' ప్రయోగం సందర్భంగా ఇస్రో బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ విజయం అంతరిక్ష సాంకేతికతలో భారతదేశ బలాన్ని, కమ్యూనికేషన్ రంగంలో మంచి మార్పుని తీసుకువస్తుంది. ఇది మన దేశానికి, ఇస్రోకి గర్వకారణం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

విజ్ఞాన శాస్త్రంలో భారత్ ప్రపంచాన్ని ముందుండి నడిపిస్తోందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మేరకు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎంఎస్–03 ఉపగ్రహ ప్రయోగంతో భారత్ కొత్త శకంలోకి దూసుకెళ్లిందని చెప్పుకొచ్చారు. ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే శాస్త్ర శక్తి మన ఇస్రోదేనని, దేశ గర్వాన్ని మళ్లీ రెట్టింపు చేసిందని తెలిపారు. ఇంటర్నెట్ కమ్యూనికేషన్ సేవలకు గేమ్‌చేంజర్‌గా సీఎంఎస్–03 ఉండనుందని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు.

4,410 కిలోల భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపిన ఇస్రో ప్రతిభకు సెల్యూట్ అని పేర్కొన్నారు. భారత్‌ను అంతరిక్ష శక్తిగా నిలుపుతున్న శాస్త్రవేత్తలు దేశ రత్నాలని ఉద్ఘాటించారు. ఎల్‌వీఎం3%-%ఎం5 రాకెట్ భారత ప్రతిభకు బ్రాండ్ అంబాసిడర్, సమాచార విప్లవానికి నూతన అడుగు ఈ ఉపగ్రహమని చెప్పుకొచ్చారు. సముద్ర భద్రత, జలాంతర్గాముల కమ్యూనికేషన్‌లో సీఎంఎస్–03 కీలకమని తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ అగ్రగామి అవుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# లండన్ లో చంద్రబాబు దంపతులకు

## ఘన స్వాగతం పలికిన తెలుగు కుటుంబాలు





**అమరావతి, నవంబర్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం సీఎం చంద్రబాబు, భువనేశ్వరిలు లండన్ వెళ్లారు. చంద్రబాబు దంపతులకు లండన్ తెలుగు కుటుంబాలు ఘన స్వాగతం పలికారు. లండన్ తెలుగు కుటుంబాలను చంద్రబాబు అప్యాయంగా పలకరించారు. ఈ నెల 4వ తేదీన ప్రతిష్టాత్మక సంస్థ ఐఓడీ నుంచి నారా భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు.

డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హెూదాలో అందుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రజాసేవ, సామాజిక ప్రభావంలో నారా భువనేశ్వరి కృషికి గుర్తించారు. ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్?కు గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటెజ్ ఫుడ్స్ సంస్థ వీసీఎండీ హెూదాలో నారా భువనేశ్వరి అవార్డు అందుకోనున్నారు. అవార్డు స్వీకరణ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఉన్న భువనేశ్వరికి 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (%×ూణ%) సంస్థ 2025 సంవత్సరానికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును నవంబరు 4న లండన్‌లో ప్రదానం చేయనుంది. హెరిటేజ్ ఫుడ్స్‌కు 'ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ ఎండీ హెూదాలో అదే వేదికపై భువనేశ్వరి అందుకోనున్నారు. ఈ కార్యక్రమం లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్‌లో జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు.

# ఫ్యాన్ బాయ్ మూమెంట్'

## సచిన్ టెండూల్కర్‌తో మంత్రి నారా లోకేశ్ సెల్ఫీ



క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్?తో తీసుకున్న సెల్ఫీని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "నా జీవితంలో ఇది ఒక 'ఫ్యాన్ బాయ్ మూమెంట్'" అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో సచిన్‌తో దిగిన ఫొటోను పోస్టు చేశారు. లోకేశ్? కుటుంబంతో సహా ముంబయిలో జరుగుతున్న మహిళ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించారు.

సచిన్ వినయం, మానవత్వం గురించి విన్న ప్రతిదీ నిజమంటూ లోకేశ్ తన పోస్టులో తెలిపారు. "సచిన్ వినయం, మానవత్వం గురించి ఎన్నో సార్లు విన్నాను. కానీ అవన్నీ నిజమని ఈ రోజు ప్రత్యక్షంగా చూశాను. అద్భుతమైన వ్యక్తిత్వం, స్ఫూర్తిదాయక వ్యక్తి సచిన్" అని లోకేశ్ పేర్కొన్నారు. సచిన్‌ను కలవడం గౌరవంగా భావిస్తున్నానని లోకేశ్ అన్నారు. క్రికెట్ చరిత్రలో అత్యున్నత స్థానం సంపాదించిన సచిన్ టెండూల్కర్ కేవలం ఒక క్రీడాకారుడు మాత్రమే కాకుండా, వినయానికి, మానవత్వానికి ప్రతీక అని లోకేశ్ ప్రశంసించారు. సచిన్ తన కృషితో

2లో

## ఘోర రోడ్డు ప్రమాదం 18 మంది మృతి..

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కారు రోడ్డు వక్క ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టడంతో 18 మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డా రు. ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లో కి వెళితే.. జోద్‌పూర్, సుర్ సాగర్ ప్రాంతానికి చెందిన 22 మంది బికనేర్‌లోని కోలాయత్ గుడికి వెళ్లారు. దర్శనం చేసుకుని ఆదివారం టెంపో కారులో ఇంటికి తిరిగి వస్తూ ఉన్నారు.

ఈ నేపథ్యంలోనే ఫలోడి జిల్లాలోని మటోడా ఏరియాలో ఊహించని దారుణం చోటుచేసుకుంది. టెంపో కారు రోడ్డు పక్క ఆగి ఉన్న ఓ వాహనా న్ని ఢీ కొట్టింది. ఢీకొట్టిన

2లో

# మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్



**నవంబర్ 02 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** జగన్ మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం ఆయన కృష్ణా జిల్లాలో పర్యటించి, పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని గ్రామాలను సందర్శిస్తారు. తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు సంఘీభావం తెలిపేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా పెడన మచిలీపట్నంలో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు.జగన్ పర్యటన వివరాలను మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలులకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు కుదేలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వారు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఉచిత పంటల బీమా వంటి కీలక పథకాలను రద్దు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందించే విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికిందని వారు దుయ్యబట్టారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో 16 సార్లు అల్పపీడనాలు తుపానులు సంభవించినా రైతులకు సరైన సహాయం అందలేదని పేర్కొన్నారు. సుమారు రూ.600 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, రైతు భరోసా కేంద్రాలు ఈ–క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శలు గుప్పించారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మొంథా తుపాను రైతుల నడ్డి విరిచిందని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ గానీ, కార్యాచరణ గానీ లేకపోవడంతో రైతులకు భరోసా కల్పించేందుకే జగన్ ఈ పర్యటన చేపడుతున్నారని పేర్ని నాని, తలశిల రఘురాం వివరించారు. రైతుల పక్షాన నిలబడి, వారి గళాన్ని బలంగా వినిపించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వారికి న్యాయం జరిగేలా చూడటమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి తక్షణ సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# ఏపీ రైతులకు.. 48 గంటల్లోపు డబ్బులు జమ



ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు ముఖ్య గమనిక. రేపటి నుంచి (నవంబర్ 3) ఏపీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుంది. సోమవారం రోజు నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు రైతులు ధాన్యం వివరాల నమోదు కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక వాట్సాప్ నంబర్ అందుబాటులోకి తెచ్చింది. 7337359375 నంబరును ఉపయోగించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు

2లో

## 'ఫ్యాన్ బాయ్ మూమెంట్' – సచిన్ టెండూల్కర్ తో మంత్రి నారా లోకేశ్ సెల్ఫీ

తరతరాల క్రికెటర్లకు ఆదర్శంగా నిలిచారని, ఆయనతో మాట్లాడటం ఒక ప్రేరణాత్మక అనుభవమని చెప్పారు.

అదే విధంగా నారా లోకేశ్ కుటుంబం ఐసీసీ ఛైర్మన్ జై షా కుటుంబాన్ని కూడా కలిశారు. జై షా, ఆయన తల్లి సోనల్ షాతో కలిసి జరిగిన ఆత్మీయ సమావేశంలో క్రికెట్, యువత పాత్ర, భారత క్రీడల భవిష్యత్తుపై సార్థకమైన చర్చలు జరిగాయని లోకేశ్ వెల్లడించారు. "బ్రాహ్మణి, దేవాంశ్‌తో కలిసి జై షా కుటుంబంతో గడిపిన సమయం ఎంతో మధురంగా అనిపించింది" అని లోకేశ్ తెలిపారు. జైషాతో క్రికెట్ అభివృద్ధి, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం వంటి అంశాలపై వారు చర్చించినట్లు చెప్పారు. జై షా కుటుంబం చూపిన ఆతిథ్యానికి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీ రైతులకు.. 48 గంటల్లోపు డబ్బులు జమ

వివరించారు. ధాన్యం విక్రయాలు జరపాలనుకునే రైతులు ఈ వాట్సాప్ నంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

మరోవైపు ఈ ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ధాన్యం కొనుగోలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,013 రైతు సేవా కేంద్రాలు ఉపయోగించుకోనున్నారు. అలాగే 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన ఒకట్రెండు రోజుల్లో వారి అకౌంట్లలో డబ్బులు జమ చేయనున్నారు. ఈ విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు తర్వాత 24 నుంచి 48 గంటల్లోపే... రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము జమచేస్తామని ప్రకటించారు. మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా రేపు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. తాడేపల్లిగూడెం ఆరుగొలనులో మంత్రి నాదెండ్ల ధాన్యం కొనుగోళ్లను అధికారికంగా ప్రారంభిస్తారు.

మరోవైపు 7337359375 వాట్సాప్ నంబర్‌కు హాయ్ అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకాల ప్రక్రియను చేపట్టవచ్చు. ఈ నంబర్ ఉపయోగించి ఎప్పుడు, ఎక్కడ, ఎంత మేరకు ధాన్యం విక్రయించనున్నామనే వివరాలను ఎంపిక చేసుకుని.. స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ సమయానికి అక్కడకు చేరుకుని రైతులు తమ ధాన్యం అమ్ముకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.అలాగే తమ ధాన్యాన్ని నచ్చిన కేంద్రంలో విక్రయించుకునే వీలుంది. అలాగే ధాన్యం వాహనంలో ఎగుమతి చేసినప్పటి నుంచి రైసుమిల్లు వద్ద దించే వరకూ జీపీఎస్‌లో ట్రాక్ చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక ధాన్యం కొనుగోళ్ల కోసం 10 వేల 700 మంది సిబ్బందిని ఉపయోగించనున్నారు.

మరోవైపు గతంలో తలెత్తిన ఇబ్బందులు మరోసారి రాకూడదనే ఉద్దేశంతో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ఈసారి క్విక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ టీమ్‌లో తహసీల్దారు, ఎంఏవో , టెక్నికల్ అసిస్టెంట్ సభ్యులుగా ఉంటారు. ధాన్యానికి సంబంధించిన తేమ, నాణ్యత విషయంలోనూ ఈ క్విక్ రెస్పాన్స్ టీమ్.. ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరిస్తుంది.

## ఘోర రోడ్డు ప్రమాదం18 మంది మృతి..

వేగానికి టెంపో నుజ్జునుజ్జయింది. టెంపోలో ప్రయాణిస్తున్న 18 మంది భక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మరికొం తమంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెను వెంటనే రంగంలోకి దిగారు. సహాయక చర్యలు మొదలు పెట్టారు.

## ముటుకూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం.సర్పంచ్ దొండపాడు చెన్నయ్య



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామంలో ప్రభుత్వ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య ప్రధాన అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద,ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పెన్షన్ పథకాలు అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తుంది తెలిపారు.పింఛన్ పంపిణీ పాదర్శకంగా,సమయానికి, అందించేలా అధికారులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది.బూత్ ఇన్చార్జిలు,గ్రామ పెద్దలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



**పెదకూరపాడు** పెదకూరపాడు నియోజకవర్గం మండేపూడి గ్రామం నందు.కోట నాగ సుధీర్ గారి దశదిన కార్యక్రమానికి హాజరయ్యి.వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు

## కంటెపూడిలో కార్తీక వన సమారాధన..సందడే సందడి

**పొట్టి శ్రీరాములు పార్క్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**పాల్గొన్న న్యాయవాదులు, డాక్టర్లు, వ్యాపారస్తులు, ప్రముఖులు**






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పొట్టి శ్రీరాములు పార్కు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం కంటెపూడి నలంద ఇంజనిరింగ్ కళాశాల ఎదురు ముప్పాళ్ల రిసార్ట్ లో కార్తిక వన సమారాధన జరిగింది.. ఉదయం కంటిపూడి భ్రమరాంబ మల్లేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిసార్ట్లో వన సమారాధన ప్రారంభించారు. పార్క్ , బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, పట్టణ ప్రముఖులు తదితరులు పార్టీలకు అతీతంగా వన సమారాధనలో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, వన సమారాధన విశిష్టత బంధాలు, బంధుత్వాలు, స్నేహితులు, చిన్ననాటి జ్ఞాపకాలు, గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు సందడే...సందడిగా గడిపారు. అనంతరం భోజనం, సాయంత్రం అల్పాహారం విందుతో 4 గంటల వరకు గడిపారు. కార్యక్రమంలో న్యాయవాది చలువాది చిన్న సత్యనారాయణ, రాజవరపు శివ నాగేశ్వరరావు, వ్యాపారి పెరుమాళ్ళ లక్ష్మీశివన్నారాయణ, బీడియర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ న్యాయవాదులు అనుమోలు జయరామ్, మర్రి వెంకట సుబ్బారెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, డాక్టర్లు సుధాకర్, మహేశ్వరరెడ్డి, అసోసియేషన్ సభ్యులు యెల్లినేడి రామారావు, గద్దె మురహరి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, త్రిపురమల్లు రవి, నరిశేటి తాండవ, గన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వన సమాధాన కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు , రాష్ట్ర వ్యవసాయ సలహామండలి మాజీ సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి , ఎస్ ఇ సి కమిటీ సభ్యులు పక్కాల సూరిబాబు ,అబ్బురు వీరాంజనేయులు కొర్లకుంట వెంకటేశ్వర్లు , కెమెరా శివ శంకర్ , యానాది , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడు తెదేపా మండల కమిటీ సమావేశం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** ఃపెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ కమిటీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్, కన్వీనర్లు,గ్రామ ముఖ్య నాయకులు,బూత్ కన్వీనర్లు,మండలంలోని ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొని పలు అంశాల పై చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పని చేయాలని సూచించారు. అన్నిగ్రామాల్లో పార్టీని మరింతగా బలపరిచేందు తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ , క్లస్టర్ ఇన్చార్జులు వడ్లమూడి అప్పారావు , షేక్ అజ్మల్లా , బెల్లంకొండ రామగోపాలరావు , భాష్యం ఆంజనేయులు , గంగాధర్ , ముంతాజ్ , సాగర్ , బాలయ్య , లీలావతి , సుజాత మరియు మండల, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుడిశ వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన గుడిశ కోటిరెడ్డి మహాలక్ష్మి కుమార్తె అపర్ణ వివాహకార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి

## ఆర్ఈసీ రోడ్డు అధ్వానం

రావికమతం నుంచి తట్టబంద మీదుగా తోటకూరపాలెం వెళ్లే (ఆర్ఈసీ) ఆర్అండ్‌బీ రోడ్డు తుఫాన్ వర్షాలకు అధ్వానంగా మారింది. ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి వాహన చోదకులకు నరకప్రాయంగా మారింది. కొన్నిచోట్ల రోడ్డు మొత్తం భారీ గొయ్యి ఏర్పడి, వర్షం నీటితో చెరువులను తలపిస్తున్నాయి. దీంతో అనకాపల్లి నుంచి తట్టబంద రావికమతం నడిచే బస్సు సర్వీసుల్లో కొన్నింటిని రద్దు చేశారు. మిగిలిన వాటిని గొంప మీదుగా నడుపుతున్నారు. దీంతో తట్టబంద, గుడ్డిప పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అడుగుకో గొయ్యితో బస్సుల కమాన్ కట్టలు నేలకు తగిలి, బస్సు బోల్తా పడే ప్రమాదం ఉందని, ఈ కారణంగా ఆ మార్గంలో బస్సులను నడపలేకపోతున్నాయని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. గోతులు పూడ్చే వరకు బస్సులను నడపలేమని సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. తట్టబంద, తోటకూరపాలెం రూట్‌లో ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో అనకాపల్లిలో కళాశాలలకు, మరుపాకలోని మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది విద్యార్థులు తాత్కాలికంగా మానేశారు. ప్రస్తుతం ఈ రోడ్డులో ద్విచక్ర వాహనాలు కూడా నడవడానికి వీలు కాని పరిస్థితి నెలకొంది. రావికమతం, బుచ్చెయ్యపేట, మాకవరపాలెం మండలాల్లో సుమారు వంద గ్రామాల ప్రజలు అనకాపల్లి వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. కొంతకాలం నుంచి క్వారీ లారీలు, గ్రానైట్ బండలను రవాణా చేసే భారీ వాహనాలు ఈ మార్గంలో వెళుతుండడం, మరోవైపు గత ప్రభుత్వం ఒక్కఏడాది కూడా నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో రోడ్డు మొత్తం ఛిద్రమైంది.

# చేతబడిపై అపోహలు అవాస్తవం ఎస్సై గిరిబాబు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో చేతబడి అంటూ వచ్చిన ప్రచారం అపోహ మాత్రమేనని పెదకూరపాడు మండల ఎస్సై గిరిబాబు ఆదివారం అన్నారు ఈ సందర్భంగా సిబ్బంది ఏఎస్ఐ రాంజీ నాయక్, కానిస్టేబుల్ యానాది తాళ్లూరు గ్రామానికి వెళ్లి విచారించగా సంబంధిత కుటుంబం మేము చర్చికి ప్రార్థనలకు వెళ్తామని ఇలాంటివి నమ్మమని తెలియజేశారు . పోలీస్ సిబ్బంది చుట్టుపక్కల కూడా ఈ విషయంపై పోలీస్ సిబ్బంది ఆరా తీయగా అవాస్తమని పరిసర ప్రాంత ప్రజలు తెలిపారు ఎస్సై గిరిబాబు మాట్లాడుతూ చేతబడి అంటూ మండలంలో ఎవరన్న ప్రచారం చేస్తే పెదకూరపాడు స్థానిక పోలీస్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు .

## మాచర్లలో ట్రాఫిక్ సాఫీగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.** మాచర్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండేందుకు అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలు అడ్డంగా నిలపడం, అనధికారిక పార్కింగ్ వల్ల కలుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ముందస్తుగా మీడియా ద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.అనంతరం ట్రాఫిక్ విఘాతం కలిగించే వాహనదారులపై పోలీసులు చర్యలు తీసుకున్నారు.

ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి,రహదారులను అడ్డుకునే విధంగా పార్క్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఇప్పటికే ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇచ్చిన తర్వాతే ఈ చర్యలు చేపట్టినట్టు సీఐ వెంకటరమణ తెలిపారు.పట్టణంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొనడానికి,ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు చెప్పారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, రహదారులను ఆక్రమించకుండా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహబూబ్ వలిని సన్మానించిన ప్రముఖ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రాఘువేంద్ర...

### మహబూబ్ వలి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి....



**మార్కాపురం.....** యోగానంద సహారా సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సమాజ సేవకులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని పట్టణంలోనే పేరుగాంచిన శ్రీ కళ్యాణి కంప్యూటర్ ఇనిస్టిట్యూట్,శ్రీ ఋషి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ యం.వి. రాఘువేంద్ర ఆదివారం న డాక్టర్ షేక్ మహబూబ్ వలి స్వగృహంలో వారిని మర్యాద పూర్వకంగా కలసి దృశ్యాలువ పూలమా లతో ఘనంగా సన్మానిం చడం జరిగినది..ఈ సందర్భంగా రాఘువేంద్ర మాట్లాడుతూ మహబూబ్ వలి భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ అత్యున్నత సేవ పురస్కారాలు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిం చారు..అనంతరం మహబూబ్ వలి మాట్లాడుతూ నిరంతరం పేదలకు, పేద విద్యార్థులకు అండగా నిలుస్తానని,నా శక్తి మేరకు వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు..

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదివారం కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లా పెద్దకూరపాడు నియోజకవర్గ కార్యాలయంలో అమరావతి, పెదకూరపాడు మండలాల ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించారు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కలిసిన వారిలో పెదకూరపాడు నాయకులు , అమరావతి నాయకులు ఉన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** మంగళగిరి సీకే కన్వెన్షన్ లో పాతూరి నాగ భూషణం కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

# రైతులకు శుభవార్త..! ఇక నుంచి ఏడాదికి రూ.9000.. ప్రకటించిన ప్రధాని మోదీ!



కేంద్ర ప్రభుత్వం అందించే రూ.6000 కిసాన్ నిధి పథకం డబ్బుకు బీహార్ ప్రభుత్వం అదనంగా రూ.3000 అందిస్తుందని, మొత్తం రూ.9000 అవుతుందని, ఇది రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీహార్ ఒకప్పుడు ఇతర రాష్ట్రాల నుండి చేపలను దిగుమతి చేసుకునేదని, కానీ, ఇప్పుడు బీహార్ ఇతర రాష్ట్రాలకు చేపలను అమ్ముతోందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇది ఎన్డీఏ ప్రభుత్వ విధానాల ఫలితంగా జరిగిందని అన్నారు.

మా ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద చిన్న రైతులకు ఏటా రూ.6,000 అందిస్తుంది. ఇప్పుడు బీహార్ కొత్త ఎన్డీఏ ప్రభుత్వం దీనికి అదనంగా రూ.3,000 పెంచబోతోంది. బీహార్‌లోని పశువుల పెంపకందారుల ఆదాయాన్ని పెంచడానికి 'బీహార్ డైరీ మిషన్' ఏర్పాటు చేస్తామని మోదీ అన్నారు. మహాఘట్బంధన్‌ను కూడా ఆయన విమర్శించారు, వారి వైరం చాలా పెరిగిందని, కాంగ్రెస్‌ను మ్యానిఫెస్టోలో లేదా ప్రచారంలో పరిగణించలేదని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం –ఆధారిత పరిశోధన, అభివృద్ధి పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 3న %×చీ=% 1 లక్ష కోట్ల %=ణ×% స్కీమ్ నిధిని ప్రారంభించనున్నారు . ఆర్జేడీ–కాంగ్రెస్ మధ్య వైరం తీవ్రంగా పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో కూడా వినిపించలేదు, ప్రచారంలో కూడా వారిని పరిగణనలోకి తీసుకోలేదు. ఎన్నికలకు ముందే ఎంత ద్వేషం పెరిగిందంటే, ఎన్నికల తర్వాత వారు ఒకరి తలలు ఒకరు పగులగొట్టుకోవడం ప్రారంభిస్తారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమి "సంకల్ప్ పాత్ర"లో పిల్లల విద్య, కుటుంబ ఆరోగ్య సంరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు నీటిపారుదల సౌకర్యాలకు సంబంధించిన నిబంధనలు రూపొందించామని ప్రధాని మోదీ చెప్పారు. ఒకవైపు ఎన్డీఏ నిజాయితీగల మ్యానిఫెస్టోను సమర్పించగా, మరోవైపు అడవి రాజ్యం నుండి వచ్చిన వారు తమ మ్యానిఫెస్టోను అబద్ధాలు, మోసం, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలతో నిండిన పత్రంగా మార్చారు. కాగా బీహార్‌లోని 243 సీట్ల అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది

## జోగి రమేష్ అరెస్ట్‌తో ఏపీలో పొలిటికల్ తుఫాన్.. నెక్స్ట్ టార్గెట్ ఎవరు?



కల్తీమద్యం కేసులో జోగి రమేష్ అరెస్ట్‌తో ఏపీలో పొలిటికల్ తుఫాన్ మొదలైంది.. జోగి రమేష్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత స్పందించారు. రమేష్ ను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం తయారీ జరిగితే తమ పార్టీ నేతలను అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. సమస్యలు, వైఫల్యాలను తప్పుదోవ పట్టించేందుకు అరెస్టు చేశారంటూ జగన్ పేర్కొన్నారు. సీబీఐ విచారణ జరపాలని పిటిషన్ వేసిన మరుసటిరోజే.. జోగి రమేష్‌ను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. భయంతో చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తున్నారని ఆరోపించారు.కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే జోగి రమేశ్ అరెస్ట్ జరిగిందన్నారు మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్. నకిలీ మద్యం కేసుపై సీబీఐ విచారణ ఎందుకు జరపడంలేదని ప్రశ్నించారు.

జోగి రమేష్ భార్య శకుంతల దేవి ఏమన్నారంటే..తన భర్త తప్పు చేసినట్టుగా.. కూటమి నేతలు ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు జోగి రమేష్ భార్య శకుంతల దేవి. తన భర్తపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

అది నకిలీ మద్యం కాదు.. స్లో పాయిజన్వైసీపీ నేతల విమర్శలకు అధికార కూటమి కౌంటర్ ఇస్తోంది. జోగి రమేష్ అండ్ టీమ్ తయారుచేసింది నకిలీ మద్యం కాదు.. స్లో పాయిజన్ అంటూ సంచలన ఆరోపణలు చేశారు టీడీపీ నేత బుద్ధా వెంకన్న. దుర్గమ్మ సన్నిధిలో జోగి రమేశ్ అసత్య ప్రమాణం చేశారు కాబట్టే.. అమ్మ ఆగ్రహించిందన్నారు. జోగి అరెస్ట్‌తో తన పేరు బయటకు వస్తుందని జగన్ భయపడుతున్నారంటూ కామెంట్ చేశారు బుద్ధా వెంకన్న. ఇదే కేసులో జోగి రమేష్ ప్రధాన అనుచరుడు ఆరేపల్లి రామును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే.. ఆయన స్టేట్‌మెంట్ రికార్డ్ చేసి విడిచిపెట్టారు. మరోవైపు.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది వైసీపీ.. ఇదిలాఉంటే.. జోగి రమేష్ అరెస్ట్ తర్వాత పాలిటిక్స్ హీటెక్కడంతోపాటు.. నెక్స్ట్ టార్గెట్ ఎవరనేది.. చర్చనీయాంశంగా మారింది..

# సినిమా



## ‘నా అభిమానులకు అంకితం’..

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కీర్తి కిరీటంలో మరో అవార్డు చేరింది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2025లో అల్లు అర్జున్ మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. ‘ఇంతటి అద్భుతమైన గౌరవం ఇచ్చిన దాదాసాహెబ్ ఫాల్కే అంతర్జాతీయ చలనచిత్ర అవార్డుల జ్యూరీకి ప్రత్యేక ధన్యవాదాలు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇతర విభాగాల విజేతలకు నా హృదయపూర్వక అభినందనలు. నిరంతర నాపై ప్రేమాభిమానాలు కురిపిస్తోన్న అభిమానులకు, ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు%ొ% ఈ అవార్డును నా అభిమానులకు వినయంగా అంకితం చేస్తున్నాను’ అని తన ఆనందానికి అక్షర రూపమిచ్చాడు అల్లు అర్జున్. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు బన్నీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ కుమార్ తో ఓ పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ది గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో సూపర్ హీరో కాన్సెప్ట్ తో హాలీవుడ్ లెవల్లో ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొనె ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.





## పరగడుపున మునగకాయ నీరు తీసుకోవడం వల్ల కలిగే లాభాలు తెలిస్తే..

మునగకాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. మునగకాయలలో ప్రోటీన్, విటమిన్లు ఎ, సి, బి కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా మేలు చేస్తాయి. మునగకాయ నీరు మిమ్మల్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడటమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. మునగకాయ ఆకు అయినా, బెరడు అయినా, లేదా మునగకాయ కాయ అయినా, మునగకాయ అన్ని భాగాలు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. మునగకాయ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ రోజు, దాని అద్భుతమైన ఐదు ప్రయోజనాలను దానిని ఎలా తయారు చేయాలో ఇప్పుడు చూద్దాం..మునగ కాయ వాటర్ శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరానికి బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడే శక్తిని ఇస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల కాలానుగుణ వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు.

2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది

మునగ కాయలు ఫైబర్, ఆయుర్వేద లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీని నీరు పేగు వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియ నిర్వహించబడుతుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది.

3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది

మునగ కాయ వాటర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అదనపు కొవ్వును తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల బరువు తగ్గడం వేగవంతం అవుతుంది.


4. మధుమేహాన్ని నియంత్రిస్తుంది

మునగ కాయ వాటర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ దీనిని తాగడం డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

5. చర్మం, జుట్టుకు ప్రయోజనకరమైనది

మునగకాయ నీటిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెరిసే చర్మాన్ని, బలమైన జుట్టును ప్రోత్సహిస్తాయి. ఇది చర్మం నుండి విషాన్ని బయటకు పంపి జుట్టు మూలాలను పోషిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మీ జుట్టుకు మెరుపు వస్తుంది.

మునగకాయ నీటిని ఎలా తయారు చేయాలి? 3-4 తాజా మునగకాయలు, 2-3 గ్లాసుల నీటిని తీసుకోవాలి. ముందుగా మునగ కాయలను ముక్కలుగా కట్ చేసుకోవాలి. వాటిని నీటిలో వేసి 10-15 నిమిషాలు తక్కువ మంట మీద మరిగించాలి. నీటిని వడకట్టి తీసుకోవాలి. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో లేదా పగటిపూట కూడా తాగొచ్చు. ఈ మునగ కాయ వాటర్ అనేది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే సహజమైన, సరళమైన నివారణ. దీనిని తీసుకోవడం వల్ల అనారోగ్యాన్ని నివారించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తుంది.



## దూరంగా ఉంటేనే మీ ఆరోగ్యానికి సేఫ్..!

బొప్పాయిలో బోలెడన్ని పోషకాలు నిండి ఉంటాయి. విటమన్ సి, ఎ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి కావాల్సిన ఇమ్యూనిటీ పెరగడంతోపాటు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. బొప్పాయి పండు తినటం వల్ల ఆరోగ్యం, అందం కూడా పెరుగుతుంది. కానీ, బొప్పాయి అందరూ తినవచ్చు అనుకుంటే మాత్రం పొరపాటే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు పొరపాటున కూడా ఈ పండు తినకూడదని చెబుతున్నారు. అలాంటి వారు బొప్పాయి తినటం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది. ఎవరు బొప్పాయి తినకూడదో ఇక్కడ చూద్దాం బొప్పాయిలో ఫైబర్, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఈ పండు ఇప్పటికీ చాలా మందికి హానికరం. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కాల్షియంతో కలిస్తే సమస్యలు వస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారు ఈ పండు తినకూడదు.

అలాగే, రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకుంటున్నవారు పులియబెట్టిన బొప్పాయి తినటం వల్ల హానికరంగా మారుతుంది. గుండె జబ్బులతో బాధపడేవారు సాధారణంగా ఈ మందును తీసుకుంటారు. అలాంటి వారికి బొప్పాయి విషంగా మారే అవకాశం ఉంటుంది.శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు కూడా బొప్పాయికి దూరంగా ఉండాలి. ఈ పండులోని ఎంజైమ్ ఆస్తమా రోగులకు హానికరం. చాలా మంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు బొప్పాయి తినకూడదు అంటారు. ఎందుకంటే అది వారికి హాని కలిగిస్తుంది.

కొన్ని రకాల అలెర్జీల వంటి సమస్యను ఎదుర్కొంటున్న వారు కూడా బొప్పాయి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే దానిలోని పపైన్ కంటెంట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. మీ చర్మంపై దురద లేదా మంటను కలిగిస్తుంది.

## వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో రికార్డ్

మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత యువ ఓపెనర్ షఫాలీ వర్మ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 49 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసింది షఫాలీ. అయితే ఒకానొక దశలో జట్టులో స్థానం దక్కించుకోవడంపై సందేహాలు ఉన్నా, ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించింది. ఈ మెరుపు ప్రదర్శనతో షఫాలీ వర్మ ప్రపంచ కప్ ఫైనల్స్ చరిత్రలోనే (పురుషులు లేదా మహిళలు) హాఫ్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కురాలైన బ్యాట్స్‌మెన్‌గా ప్రపంచ రికార్డును సృష్టించింది. తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఈ యంగ్ ప్లేయర్, సెంచరీకి చేరువలో 87 పరుగుల వద్ద అవుట్ అయింది.

ప్రపంచ కప్ ఫైనల్‌లో షఫాలీ వర్మ ప్రదర్శన ఆమె తండ్రికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా, తన జట్టుకు గొప్ప ఊపునిచ్చింది. ప్రపంచ కప్ జట్టులో స్థానం దక్కించుకోలేకపోయిన షఫాలీకి, సెమీఫైనల్‌కు ముందు పత్రికా రావల్ గాయపడడంతో జట్టులో అవకాశం లభించింది. సెమీఫైనల్‌లో కేవలం 10 పరుగులకే ఔటైన షఫాలీ, సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో అద్భుతంగా పుంజుకుంది. వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌లో ఆమె బ్యాటింగ్‌కు దిగి కేవలం 49 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసింది.

ఈ హాఫ్ సెంచరీ షఫాలీకి వ్యక్తిగతంగా చాలా కీలకం. ఎందుకంటే, సుదీర్ఘ కాలంగా ఆమె వన్డే క్రికెట్‌లో మంచి ప్రదర్శన కోసం ఎదురు చూస్తోంది. షఫాలీ వన్డే క్రికెట్‌లో మూడు సంవత్సరాలకు పైగా (జూలై 2022 తర్వాత) హాఫ్ సెంచరీని నమోదు చేయలేకపోయింది. ఈ కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే 40 పరుగుల మార్కును దాటి, 49 పరుగుల వద్ద ఔటయింది. ఈ ఫైనల్ ఇన్నింగ్స్ ఆమె కెరీర్‌లో ఐదవ వన్డే హాఫ్ సెంచరీ. ఈ ప్రదర్శనతో ఆమె తన ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పెంచుకుంది.




షఫాలీ వర్మ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ప్రపంచ కప్ ఫైనల్ చరిత్రలోనే (పురుషులు, మహిళలు ఇద్దరిలో) హాఫ్ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కురాలైన బ్యాట్స్‌మెన్‌గా షఫాలీ వర్మ (21 సంవత్సరాల 278 రోజులు) ప్రపంచ రికార్డును సృష్టించింది. అంతేకాకుండా, వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో అర్ధ సెంచరీ చేసిన మూడో భారత ఓపెనర్గా కూడా ఆమె నిలిచింది. 2003 పురుషుల వరల్డ్ కప్ ఫైనల్‌లో వీరేంద్ర సెహ్వాగ్, 2017 మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌లో పూనమ్ రౌత్ ఈ ఘనత సాధించారు.

షఫాలీ సెంచరీకి చేరువలో ఔట్ అయినప్పటికీ, తన తండ్రికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. 28వ ఓవర్లో అయాబొంగా ఖాకా బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడే ప్రయత్నంలో షఫాలీ 87 పరుగుల వద్ద అవుట్ అయింది. ఆమె 78 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టింది. సెమీఫైనల్‌లో తక్కువ పరుగులకే ఔటైన తర్వాత, ఫైనల్‌లో పెద్ద ఇన్నింగ్స్ ఆడతానని షఫాలీ తన తండ్రికి వాగ్దానం చేసింది. సెంచరీ మిస్సైనా, 87 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, తన మాటను నిలబెట్టుకుంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.